# తప్పెవరిది?



పోతుకూచి వెంకటేశ్వర్లు

గోదావరి రైల్వేస్టేషన్‌లో గందరగోళంగా వుంది. ఎంతో సందడిగా వుంది. దడ పుట్టించేదిగా వుంది. అందరు గుమిగూడారు. కారణం ?

పారాణి కుండ పగిలినట్లుంది. తిలకం వలికినట్లుంది. ఎఱ్ఱని కార్పెట్టు పరిచి వట్లుంది. రక్తం గడ్డకట్టినట్లుంది. ఆ నడుమ ఓ నడివయస్కురాలి ఆకారం పడి వుంది.

మూగిన జనానికి మైకం కమ్మింది. చేయవలసిన కర్తవ్యం తోచకుండా వుంది. శవాన్ని గుర్తించటంగాని, యీ విషయాన్ని పోలీసులకు తెలపాలని గాని తెలియక కాదు, తెల్సి తెల్సి చేతులు కాల్చుకోవటం దేనికని! అందుకె ఆ శవం ఆ వూరి దమయంతి దని తెలిసి, ఆ విషయం పోలీసులకు చెప్పే గుండె ధైర్యం అక్కడ మూగిన వాళ్ళకి లేదు.

రైలు వెళ్లి చాలసేపే అయినా — జనం యింకా అక్కడ కుప్పపోసి నట్లుండేటప్పటికి అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్‌కి అనుమానం వచ్చింది—ఓ పోర్టరును పోయి విషయం తెలుసుకురమ్మన్నాడు. వెళ్లిన పోర్టరు నిస్తపోయాడు — ముచ్చెమటలు పోసాయి. కాళ్ళు వణికాయి. దమయంతి తనకు తెలుసు— తన పిల్లలు ఆవిడ స్కూల్లోనే చదువుకుంటున్నారు. అయితే యీ దారుణం ఎందుకు జరిగింది ? ఎలా జరిగింది ? సరే యిప్పుడు జరుగాల్సింది ? అసిస్టెంటు స్టేషన్ మాస్టరుకు యీ విషయం చెప్పి తన ఆలోచనలో పడ్డాడు. అయితే యిది స్టేషన్ మాస్టరుకు, తర్వాత రైల్వే పోలీసులకు తెలిసింది. అక్కడ పోలీసు కాపాలా పెట్టారు.

శవాన్ని గుర్తుపట్టారు కాబట్టి, ఆయిన వాళ్ళని పిలిపించారు. అక్కడున్న వాళ్లని అడిగారు. చాల విషయాలు బయట పడ్డాయి.

* * *

దమయంతి ఓ హైస్కూలు టీచర్. అదే స్కూల్లో పనిచేస్తున్న రామారావుతో పరిచయం పెరిగింది. పరిణయంగా మారింది. అయితే అది కులాంతర వివాహం. అందుకే అయిన వాళ్ళందర్నీ ఎదిరించి— అందర్నీ వొదులుకుని - యిద్దరూ యిపతలకు వచ్చేసారు.

కొత్త కాపురం— కాలం తెలియకుండా యిద్దరూ కలిసిపోయి బ్రతుకుతున్నారు. వారి కోరికల ఫలితంగా నీరజ రూపు దాల్చుకుంది.

విధి మహా చెడ్డది. చక్కని జంటను చూసి సమాజానికి కన్ను కుట్టింది. దిష్టి పెట్టింది. ఫలితంగా రామారావుకి సుస్తీ చేసింది. అదే తగ్గి పోతుందని తోసుకు తిరిగాడు చాలా కాలం.

అయితే పరిస్థితి విషమించి స్థితి కోల్పోయిన సమయంలో హాస్పటల్‌కి తరలించడం జరిగింది. అది మెదడు వ్యాధి (మెనింజైటిస్) అన్నారు. చాలాకాలం వుండాల్సి వుంటుందన్నారు. జాగ్రత్తగా మందులు వాడాలన్నారు. మందులకే బోలెడంత డబ్బు ఖర్చయింది. అంతకు మించిన ఖర్చులు ఎన్నో అయినాయి.

స్కూల్లో కాలు నిలవటం లేదు దమయంతికి. అదివరకటంత ఏకాగ్రత, దీక్ష, దక్షత లోపించాయి. ఫలితంగా తన సెక్షన్ పిల్లల ఫలితాలు దెబ్బతిన్నాయి.

బాధగా వుంది అయినా సంచయగలదు. రోగిష్టి భర్తను హాస్పటల్లో వుంచాల్సి వచ్చింది. యింటిపని చేసుకుని, అన్నం తిని, అన్నీ సర్దుకుని హాస్పటల్‌కి వెళ్ళి, భర్తకు అన్నీ సమకూర్చి, పిల్లను తండ్రి వద్ద వుంచి స్కూలుకి చేరుకుంటుంది. అయినా మనస్సంతా అక్కడే వున్నప్పుడు అన్యమనస్కంగా ఏదో చెబితే ఫలితాలు ఎలావుంటాయి? తనూ శెలవు పెడదామంటే ఆధారం యింకా భర్త పెట్టుకున్న లీవు సాంక్షన్ అవలా. రామారావుకి పూర్తి స్వస్థత చిక్కుతుందని డాక్టర్లు నిర్ణయింగా చెప్పలేకపోతున్నారు.

యీ స్థితిలో స్కూలు సెక్రటరీ నుంచి పిలుపొచ్చింది. స్వయంగా వెళ్ళి విషయం విడమర్చి చెప్పింది.

అందుకు ఓ నిషపు నవ్వు నవ్వాడు. ఓ ఓర చూపు చూచాడు, పడగవిప్పిన త్రాచులా చూచాడు.

తనకూ కొన్ని కష్టాలున్నాయట. తనకూ కొన్ని కోరికలున్నాయట తనకు దమయంతి మీద ఎప్పుడో కోరిక కలిగిందట అసలు రామారావుని తొందరపడి పెళ్ళి చేసుకోకుండా వుంటే తనే పెళ్ళాడేవాడుట. పెళ్ళిచేసుకొన్న భార్య మంచాన పడిందట. తినే ఉప్పుకారం పుక్కిరి బిక్కిరి చేస్తున్నాయిట. తను వూరుకోలేకన్నాడు. తమాయించుకోవటం కష్టంగా వుందట.

పరిస్థితి విషమిస్తున్నదని తెలుసుకుంది. అక్కడ తనకు దిక్కెవరు లేరని తెలుస్తోంది. అందుకే నేర్పుగా తప్పించుకోవాలని తరువాత వస్తానంటూ వెనుదిరిగింది దమయంతి.

అయితే చేయి పట్టుకు ఆపాడు. గింజుకుంది. లాభం లేకపోయింది. కాళ్ళమీద పడింది. నీ స్థానం అది కాదంటూనే గుండెల మీదకు లాక్కున్నాడు. దమయంతి గుండె ఆగిపోయింది. తర్వాత గుండె రాయి చేసుకుంది. అంతా అయింతర్వాత తీరిగ్గా చెప్పాడు, విడమర్చి మరీ చెప్పాడు— ''ఇది ఎక్కడన్నా చెప్పుకున్నావో— వాడా రోగిష్టి మనిషి. నీకూ ఉద్యోగం వూడుతుంది. నికో ముద్ర పడింతర్వాత అది నువ్వే బట్టబయలు చేసుకుంటే తర్వాత నీ బ్రతుకు, నీ కూతురి భవిష్యత్ ఆలోచించుకో. మీవాళ్ళెవ్వరూ మిమ్మల్ని ఆదరించరు ఆదుకోరు మంచిగా వున్నావా నేనే నీకు ఆధారం కల్పిస్తా— ఆదరణ చూపిస్తా !''

కళ్ళు వర్షిస్తున్నాయి. కాళ్ళు చచ్చుపడినాయ్. వళ్ళు మద్దయింది మెదడు మొద్దుబారింది.

''నీకు పెన్షన్ బాధ్యత కొంచెం తగ్గించే ఏర్పాటు చేస్తా. దిగులుపడకు. నువ్వు చెప్పినా చెప్పకపోయినా క్లాసు యింకెవరికన్నా అప్పచెప్పే ఏర్పాటు చూస్తా. అయితే అవసరమైతే కబురుపెట్టి నప్పుడు నీ శరీరం నా కప్పగించు' అంటూనే— 'అవసరానికి వుంచు' అంటూ ఓ నోట్ల దొంతర చేతిలో పెట్టి చేతులు దులుపుకున్నాడు.

మిగిలిన శక్తి కూడగట్టుకుని విలాగో బయటపడి యిల్లు చేరుకుంది. గోడు గోడున ఏడ్చింది తల గోడకేసి బాదుకుంది. కర్తవ్యం ముందు సంగతి ఆలోచించమంటోంది. ఆ కాగితాలు చింపెయ్యాలను కుంది తన్ను తాను తగలబెట్టుకోవాలనుకుంది ఫలితం ?


మంచాన వున్న రామారావు, ఎదుగుతున్న నీరజ! ఏమి చెయ్యలేని స్థితి ఆ స్థితిలో స్థిమితం కోల్పోతున్నా ఆలోచించింది. రామారావు కోలుకోవాలన్నా, తిరిగి మనిషిగా తిరగాలన్నా తనకు వుద్యోగం వుండాలి, డబ్బూ అవసరమే !

అందుకే చాలసేపటికి ఓ నిర్ణయానికి వచ్చింది. కళ్ళు తుడుచుకుంది. చీర మార్చుకుంది. హాస్పటల్‌కి వెళ్లింది డాక్టరు నడిగి మంచివి, ఖరీదైనవైనాసరే మందులు రాసిమ్మన్నది తన రాముం త్వరగా కోలుకో వాలన్నది. డాక్టరు పెద లిస్టే యిచ్చారు చాలానే అయింది అయినా యిప్పుడు లెక్క చెయ్యాల్సినపనిలేదు. చేతినిండుగా డబ్బు దిమరి. అన్ని అమరటంతో రామారావు పరిస్థితి మెరుగైంది. లేచి తిరగ్గలుగుతున్నాడు. అయితే జ్ఞాపకశక్తి కొంచెం తగ్గింది. చేతుల్లో కొంచెం పటుత్వం తగ్గింది. క్రమంగా అన్నీ సర్దుకుంటాయని కొన్ని మందులు వ్రాసి యింటికి పంపారు. అయితే యింకా సంవత్సరం పాటు మందుల వాడాలన్నారు

అయితే యింట్లో వాతావరణం చూస్తే రామారావుకి అనుమానం వచ్చింది. ఇద్దరూ సంపాదించే రోజుల్లో కూడ యిన్ని సమకూడంది, వక్కరి సంపాదనతో ఎలా సాధ్యపడిందో అర్థం అవటంలా? అదే అడుగుతే— ప్రావిడెంట్‌ఫండ్ లోనని, కొన్ని ట్యూషన్స్ ఒప్పుకున్నానని ఏదో వొకటి చెబుతుండేది. నిజమె అయుంటుంది అందుకే సాయంత్రం వేళ కొంతసేపు యింటివద్ద వుండేది కాదు.

క్రమేపీ కోలుకున్నాడు రామారావు. అయితే చాలా కాలమే పట్టింది. తిరిగి వీధిలో అడుగు పెట్టగలిగాడు అయితే చాల చెడు వినాల్సి వచ్చింది. అప్పుడప్పుడే కోలుకుంటున్నవాడల్లా మానసికంగా దెబ్బతిన్నాడు.

కారణం— దమయంతి కారక్టర్ గురించి చెడుగా చెప్పుకుంటున్నారు వూరంతా. అంతా అయోమయంగా తోచింది. అందుకేనా ఇంతగా సౌకర్యం సమకూరింది. అయినా ఏం చేయ



హస్తప్రయోగము • నపుంసకత్వము
# సెక్సుహాస్పటల్




దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!
డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P.
గవర్నరుపేట, మ్యూజియం రోడ్, విజయవాడ 2 (A.P.)
ముఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స
VTS/P/84

**నెలకు రు. 1000 సంపాదించండి**
ఎలెక్ట్రిక్ గైడు రు. 10, ఫొటోగ్రఫి రు. 10, రేడియో గైడు రు. 10, వివాహపు జీవితము 100 బొమ్మలతో రు. 10, మెడికల్ సెక్సు గైడు 88 బొమ్మలతో రు. 10, టైలరింగు మరియు కట్టింగు గైడు రు. 10, డ్రాయింగ్ & పెయింటింగు రు. 10, 300 కుటీర పరిశ్రమ గైడు రు. 20, 350 ఎంబ్రాయిడరీ డిజైన్ రు. 8.
పోస్టేజి ప్రతి ఒక్కటికి రు. 1—50.
**ILFA BOOK DEPOT,**
ALIGARH-25.

## మీరు నిరుద్యోగులుగా ఉన్నారా?
అయితే వెంటనే చేరండి. 7th Class నుండి S.S.C., INTER Degree వరకు ఏ ఒక్కటి అయినను పూర్తి చేసి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు అగ్రికల్చరల్ కోర్సులలో రెండు నెలలు శిక్షణ ఇచ్చి ఈ క్రింది ప్రభుత్వ ఉద్యోగములలో నియమించుటకు అర్హులు. ఉచిత భోజన వసతులతో ఒక్కొక్కరికి రు. 100/- స్టైఫండ్ ఇవ్వబడును. స్త్రీలకు ప్రత్యేక హాస్టలు కలదు. ఉచితముగా టైపు, షార్టుహాండ్, టైలరింగ్, ఎంబ్రాయిడరి నేర్పబడును. POSTAL ద్వారా కూడా శిక్షణ కలదు. ఉద్యోగము 1. Field Officer 2. Tach Asst. 3. U.D.O. 4. L.D.C. అన్ని వివరములకు ఈ క్రింది అడ్రసుకు ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా రు 4/ M.O ద్వారా పంపి అప్లికేషన్ & ప్రాస్పెక్టసును పొందవచ్చును.
**PRINCIPAL, S. V. T. A. T. College,**
Post Box No. 30, Chilakaluripet-522616, GUNTUR (Dt).

## బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
## స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
**లోధ్ర**
75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!
ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు.............
విలాసము:.............
.............PIN.............





**కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్** రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్ —


# తప్పెవరిది?

గలడు? చేయగలననుకున్నాడు దమయంతిని నిలదీసి అడిగాడు. మొదట్లో మొరాయించినా ఆపరిస్థితుల్లో తనుబలైపోయానంది తన్ను బలిపసువుగా తయారు చేసారంది. మాటా మాటా పెరిగింది. వుద్యోగం మానెయ్య మన్నాడు. అయితే తీరిగ్గా ఆలోచించిన మీదట రామారావు తిరిగి వుద్యోగంలో చేరే వరకన్నా కూటికోసం దమయంతి వుద్యోగంలో సాగాల్సి వుందనిపించింది. అంతకుమించి అప్పట్లో వేరే మార్గంలేదు.

కొంచెం స్వస్థత చిక్కింతర్వాత స్వయంగా వెళ్లి హెడ్‌మాస్టరుని కలుసుకున్నాడు. తనదేముంది సెక్రటరీని చూడమన్నాడు. వాడ్ని చూస్తేనే చిరాకెత్తింది. అయినా తమాయించుకున్నాడు. అర్జీ అందుకున్నాడు. యింకా పూర్తిగా కోలుకున్నట్లులేరే అంటూ అనుమానం వెలిబుచ్చాడు. వీడు వుద్యోగంలో చేరుతే ఎలా అని అనుమానంగా చూచాడు. కావాలనే అవమాన పరిచాడు.

అహం దెబ్బతింది రామారావుకి. అందుకే ఎదిరించే మాట్లాడాడు. అవసరమనుకుంటే వైద్యపరీక్షకు పంపమన్నాడు. తను పూర్తిగా కోలుకున్నానన్నాడు. అలా అని నువ్వనుకుంటున్నావని త్రోసిపుచ్చాడు సెక్రటరీ. కోపంతో నిజంగా త్రోసాడు రామారావు. దాంతో గలాభా జరిగింది.

మతి స్థిమితంలేక రామారావు సెక్రటరీ మీద చేయి చేసుకున్నాడన్నారు. అటువంటి వాడికి ఉద్యోగ మేమిటన్నారు. ఉద్యోగానికి ఉద్వాసన పలికి ఆ పోస్టులో యింకొకర్ని వేస్తే మంచిదన్నారు. అయినా తీరుబడిగా ఆలోచిద్దా మన్నారు.

దమయంతి ప్రార్థనమీద అంతవరకు జరిగిన కాలాన్ని సెలవుగా మంజూరు చేసి ఆ మొత్తం రామారావుకి యిచ్చి, యిక ఆ మ్యాలుతో ఋణం తీరిందన్నారు.

రామారావుకు ఏం చేయాలో తోచల్లా. ఇంట్లో జరుగుతున్నది చూస్తూ వుండలేక పోతున్నాడు. బయట వినే మాటలతో వుడికి పోతున్నాడు. అధికారులు చేసిన అన్యాయాలకు కుతకుతలాడి పోతున్నాడు. పై అధికారులని కలుసుకోవాలనుకున్నాడు. దమయంతితో చాల విషయాలు చర్చించాడు. చాలా చికాకులు వచ్చాయి.

ఎన్నో చిక్కులు ఎదురయ్యాయి. చేయగలిగింది లేదనిపిస్తోంది. అంతా చేతులు జారిపోయినట్లనిపిస్తోంది. దమయంతి ఆ విధంగానైనా వుద్యోగంలో కొనసాగాల్సిన అవుసరం ఎంతైనా వుందని ఖచ్చితంగా చెప్పింది. లేకపోతే ఆకలిచావులు తప్పవంది.

'చచ్చినా ఫరవాలేదు. పరువు ముఖ్యం' అన్నాడు.

అది ఎప్పుడో పోయింది. ప్రాణాలన్నా మిగలాలంది. తమకోసం కాకపోయినా ఎదిగిన నీరజ కోసం అన్నా బ్రతకాలంది.

దాంతోతట్టుకోలేకపోయాడు రామారావు. చేతిలోవున్న డబ్బుతో బాధలు మరిచిపోవటానికంటూ మద్యానికి బానిసయ్యాడు. చేతిలో డబ్బు అయింతర్వాత భార్యని అర్థించాడు. తరువాత బ్రతిమిలాడాడు. రానురాను చేయి చేసుకోవటం జరిగింది. ఒకరినిచూస్తే మరొకరికి అసహ్యం. తీవ్రమైన మనస్పర్థలు, గొంగళి పురుగుని చూచినట్లు చూసుకునేవారు. అందుకే సాధ్యమైనంతవరకు ఒకరి నుంచి మరొకరు తప్పించుకు తిరుగేవారు. కేవలం డబ్బుకోసమే తన్ను ఆశ్రయిస్తున్న భర్తని చూస్తే చీడపురుగుని చూచినట్లుండేది దమయంతికి.

డబ్బుకోసం యింత నీచానికి దిగజారిన భార్యని చూస్తే చీదరింపుగా వుండేది రామారావుకి.

అయినా పూర్తిగా బంధముక్తి చేసుకోలేకపోతున్నారు. డబ్బుకోసం రామారావు, మగదిక్కుకోసం దమయంతి అలా సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

ఏదోశైమిలో కొంతప్పుడు కొన్నిరోజులకు కనబడేవాడు. వచ్చినప్పుడు బ్రతిమాలో భయపెట్టో డబ్బు చేజిక్కించుకునేవాడు. తిరిగి ఎక్కడ తిరిగేవాడోగాని ఆ డబ్బు అయేంతవరకు కనబడేవాడు కాదు.

యీ ఖర్చులతో ఒక విధంగా దమయంతి యిరకాటంలో పడింది. అందుకే సెక్రటరీని తనే ఆశ్రయించాల్సి వచ్చేది. తన అవసరాన్ని తీర్చుకుని ఓ పదో పరకో ముట్టచెప్పేవాడు.

నీరజ పెరిగింది. పెద్దదైంది. ఓరోజున తనతో వస్తూ సెక్రటరీ కంట బడింది. తర్వాత కలిసినప్పుడు పిల్లదాన్ని గురించి పరామర్శించాడు. ఏంచేయాలనుకుంటున్నావన్నాడు. ఫైపు పాసయ్యింది గనుక ఏదన్నా ఉద్యోగంలో పెడదామను కుంటున్నానన్నది.

'తనే వుద్యోగం కల్పిస్తే? తల్లిలాంటి వుద్యోగంలోకి దింపుతే' ఏదో స్ఫురించింది సెక్రటరీకి. 'అయితే యీసారి నీతో తీసుకురా! తెలివితేటలు అవీ చూసి వీలయితే మన స్కూల్లోనే ఏదో ఉద్యోగంలో వేయిద్దాం!'

దమయంతికి ఏమీ తోచలా! యింటివద్ద తల పట్టుకు కూర్చుంది. ఇంతలో రామారావు వచ్చాడు, డబ్బు తెమ్మన్నాడు.

కూతురి భవిష్యత్తు విషయం చర్చించాలంది. యిప్పుడాతీరికలేదన్నాడు. తప్పదంటూ జరిగింది చెప్పింది.

'దాన్ని నాశనం చేస్తాడేమో!?'

'ఆ భయంలేదు, మనం వున్నాంగా! అదన్నా గుట్టుగా ఉద్యోగం చేసుకోగలిగితే మనం ఎక్కడికన్నా పోవచ్చు, ఏం అయినా ఫరవాలేదు.'

'దాన్ని అలాగే చేస్తే' అనుమానంతో రామారావు పదేపదే అనటంతో, దమయంతికి అది నిజమే అనిపించింది. 'అయినా అలా జరక్కుండా చూస్తా'నంది.

'చూద్దాంగా' అంటూ చూస్తుండగానే డబ్బు గుంజుకుని బయటకు నడిచాడు రామారావు.

*         *         *

సాయంత్రం ఎనిమిది గంటల ప్రాంతంలో చేతులకు తిలకం పూసుకున్నట్లు, హోలీ పండుగ జరుపుకున్నట్లు, ఒంటిమీద గులాం చిలకరించినట్లు, అత్యవసర పనిమీద హడావిడిగా వచ్చినట్లున్నా, ధైర్యంగా పోలీస్టేషన్‌లోకి అడుగుపెట్టిన వ్యక్తిని చూసి సెంట్రీ జంకాడు. తిన్నగా స్టేషన్ లోపలకి నడిచాడు రామారావు.

'నేనే దమయంతిని చంపింది. అనుమానంగా వుందా? ఇదిగో రక్తపు మరకలు. ఇంకో శవం వుంది. అదీ తెలుస్తుంది.'

'నేనెవడ్ని ఎందుకు చంపానసుకుంటున్నారా? నేనే దమయంతి మొగుణ్ణి. మొదట్లో అసలు మొగుణ్ణి. తర్వాత పేరుకు మాత్రం మొగుణ్ణి. అయితే ఎందుకు చంపానంటారా?'

'ఒకళ్ళనే కాదుగా! జంటగా నరికేసా.'


తేల్రగుడ్లువేసి చూస్తున్నాడు రైటర్.

'అవును. యీరోజు సాయంత్రం చీకటి పడుతుండగా దమయంతి, అంటే నా పెళ్ళాం మా కూతురు నీరజని తీసుకుని స్కూలు సెక్రటరీ యింటికి వెళ్ళింది. పూర్తిగా త్రాగినా అలవాటే కాబట్టి నేనూ ఫాలో అయ్యాను. వుద్యోగానికని వచ్చిన పిల్లదాన్ని వృత్తిలోకి దించాలనుకున్నాడు నీచుడు.

బ్రతిమిలాడింది–భయపెట్టింది. అయినా సెక్రటరీ నీరజను చెరపెట్టాడు. అంతా పొంచి చూస్తూనే వున్నా.

అసహాయస్థితిలో నీరజ. సహనం కోల్పోయిన దమయంతి సహాయం కోసం కాబోలు బయటకు పరుగెట్టింది. అదే సమయంలో నేను లోపలికి దూకా. ఆవేశం కట్టలు తెంచుకుంది.

కడుపుకోసం చాల అవమానాలే భరించా, ఆఖరికి ప్రేమించి పెళ్ళి చేసుకున్న



ధర్మపథం

# అనుగ్రహతారతమ్యం

— బులుసు వేంకటరమణయ్య

పరమపదనాథుని దర్శనం కోసం వచ్చిన సనకసనందనుల నడ్డుకొన్న కారణంగా ద్వారపాలకులైన జయ విజయులు శాపగ్రస్తులై శ్రీహరికి తీరని విరోధులైనారు. మూడు జన్మలలో వారా విరోధాన్ని సాగించారు. శాపం పొందిన తర్వాత తొలి జన్మలో వారు హిరణ్యాక్ష, హిరణ్యకశిపులైనారు. తర్వాతి జన్మలో రావణ, కుంభకర్ణులుగానూ, మూడవ జన్మలో శిశుపాల, దంతవక్త్రులుగానూ జన్మించారు. హిరణ్యాక్షుడి కంటే హిరణ్యకశిపుడూ, కుంభకర్ణుడి కంటే రావణుడూ, దంతవక్త్రునికంటే శిశుపాలుడూ ఎక్కువ పగ కలిగి ఉన్నందున ఈ మూడు జన్మలలోనూ వారే ముఖ్యులుగా పేరు పడ్డారు.

భగవంతుడైన శ్రీహరి చేతిలో వీరు మరణించినందువల్ల ఎక్కువ భోగ భాగ్యాలు లభించాయి. వీరిలో శిశుపాలుడికి మాత్రం భగవంతునిలో లీనమయే భాగ్యం లభించింది. హిరణ్యకశిపులకు మాత్రం ఆ అదృష్టం కలగలేదు. ఇట్టి వ్యత్యాసం ఎందుకు కలగవలెను ? అనే సందేహం పూర్వకాలంలోనే మైత్రేయాదులైన కొందరికి కలిగింది. ఆ సందేహానికి సమాధానం విష్ణు పురాణంలో చెప్పబడింది.

రాక్షసులకు రాజైన హిరణ్యకశిపుడు నిరాఘాటంగా రాజ్యాన్ని పాలించడం వల్ల తన్ను ఎదిరించేవారుగాని, తనకంటె అధికులుగాని ఎవ్వరూ లేరనే దృఢ విశ్వాసంతో ఉండేవాడు. శ్రీహరి నామాన్ని ఉచ్ఛరించడంగాని, వినడంగానీ ఇష్టం లేదు. తన్ను సంహరించడానికి వచ్చిన నృసింహమూర్తిని చూచి, వింత మృగమనే తలచాడు. కాని, భగవదవతారమూర్తి అనే భావన కలగలేదు. అందువల్ల శ్రీహరిలో ఐక్యం పొందలేక పోయాడు. భగవంతుని చేతిలో మరణించినందున ఇతరములైన రాజ్య భోగాలను మరుజన్మలో అనుభవింపగలిగాడు.

రావణుడుగా పుట్టినప్పుడు కూడా దురహంకారమే ఉండినది. మానవులను ఏమాత్రం లెక్కచెయ్యలేదు. భగవదవతారమూర్తియైన రామునియందు రావణునికి మానవుడనే భావన మాత్రమే ఉండినది. భగన్మహిమను అతడు గ్రహించలేదు. నామాన్ని ఉచ్ఛరించలేదు. అందువల్ల మరణానంతరం శ్రీహరిలో లీనం కాలేదు. శ్రీరాముని చేతిలో చచ్చిన పుణ్యంవల్ల ఇతర లాభాలు పొందగలిగాడు.

శిశుపాలుని పద్ధతి వేరు. భగవన్మూర్తి యగు శ్రీకృష్ణుని యందు తీరని ద్వేషం ఇతనికి ఉన్నది. అందువల్ల మనసులో ఎప్పుడూ శ్రీకృష్ణుడే మెలగేవాడు. అతన్ని నిందించినప్పుడు, అతని ఘన కార్యాలు పేర్కొనడం, అతని నామములను ఉచ్ఛరించడం ఎడతెగకుండా జరుగుతూనే ఉండేది. ద్వేష భావంతోనయినా సదా శ్రీహరి నామస్మరణంవల్ల, మహత్కార్యాలను పేర్కొనడం వల్ల శిశుపాలునికి అనన్య దుర్లభమైన భగవత్సాయుజ్యం లభించింది. ఇలా ఆయా పరిస్థితులను బట్టి భగవదనుగ్రహంలో వ్యత్యాసం కానవస్తుంది.

---

# తప్పెవరిది!

దమయంతి యీ స్థితికి దిగజారినా, సహించి వూరుకున్నా. ఇంట్లో వుండలేక వ్యసనాలకు బానిసనై, ఆశలన్నీ నీరజ మీదే పెట్టుకుని బ్రతుకుతుంటె, దానికి సమాధికట్టబోతుంటే గింజుకుంటున్న బలిపశువులా అది నాశనం అయిపోతుంటె యిక చూస్తూ వూరుకోలేకపోయాను. ఆవేశంలో వాళ్ళ నడిగాను. అందుకే మొలలోంచి బాకు దూసా. ఒకే వేటుతో సెక్రటరీ నేల కొరిగాడు. నీరజ నిశ్చేష్టురాలయింది. అయితే వెంటనే అక్కడి నుంచి తప్పించుకోవాలని వేగంగా బయటికి వచ్చి గోదావరి స్టేషన్ చేరుకున్నా—

వీలయితే ఏదో ట్రైన్‌లో వూగ హొదిలి పారిపోదామని లేదా గోదావరిలో అంతా తుడిచేసుకుందామని. అయితే అక్కడ మరో సంఘటన.

అక్కడి పోలీసు స్టేషన్‌లో నుంచి బయటకి వస్తోంది దమయంతి. కారణం వూహించగలిగా. బహుశా సహాయం అర్థించి వుంటుంది. నేను ఎదురుపడగానే ఆదుర్దాగా ఏదో చెప్పబోయింది. నీరజని రక్షించాలని కొంత సౌజ్ఞల ద్వారా, కొంత మాటలద్వారా చెప్పబోయింది. అయితే నాలో సహనం చచ్చిపోయింది. కోపం కట్టలు తెంచుకుంది. దీనికంతకూ కారణం నువ్వుకదూ? వొద్దన్నా వినకుండా ఉద్యోగం అనే ఆశ కల్పించింది. ఈ ఊబిలోకి దించింది నువ్వేగా. వెనకా ముందూ చూడకుండా కసిగా ఓ పోటు పొడిచా! కత్తి లాగకుండానే అలాగే వదిలేసి యిలా వచ్చా! చేసుకోండి, యిక మీ యిష్టం వచ్చింది చేసుకోండి. నే ననుకున్నది నెరవేరింది. పాపుల్ని పొడిచేశా. పరలోకానికి పంపించేశా. పాపాన్ని చంపేశా. పాపానికి సమాధి కట్టేశా !''

ఏ భావనా లేకుండా తాపీగా చెబుతున్న రామారావుని చూసి నివ్వెరపోయారు అక్కడి పోలీసు సిబ్బంది !

* * *

యింతకీ తప్పెవరిది ?

నిరర్థకజీవి అయిన రామారావుదా ?

నిస్సహాయురాలయిన దమయంతిదా ?

ఆ నిస్సహాయతను ఆసరాగా తీసుకుంటూ తమ సరదాలు తీర్చుకుంటున్న పెద్ద మనుష్యులదా ?

యిట్టి స్థితిగతులకు కారణభూతమైన సమాజ వ్యవస్థదా ?

చూస్తూ పట్టించుకోని ప్రభుత్వానిదా ?

తప్పెవరిది ?

తప్పెవరిది ? ?

తప్పెవరిది ???